




# తొలి సమయం

దిన పత్రిక

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 280 శనివారం 05-10-2024 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..


# కేబీఆర్ పార్క్ చుట్టూ రోడ్ల విస్తరణకు గ్రీన్ సిగ్నల్..



## అండర్ పాస్, ఫ్లై ఓవర్ల నిర్మాణానికి అనుమతి

**క్రీడాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ**

**అంతర్జాతీయ స్థాయిలో కొత్తగా క్రీడా విధానం**

**క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అందించేలా స్పోర్ట్స్ వర్సిటీ**

**యంగ్ ఇండియా కోచింగ్ సెంటర్ల ఏర్పాటు**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి**

**ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష**

**తొలి సమయం హైదరాబాద్** మూసీ ప్రక్షాళన ప్రతిష్టాకంగా చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం, కేబీఆర్ పార్క్ చుట్టూ రోడ్ల విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అండర్ పాస్, ఫ్లై ఓవర్ల నిర్మానానికి అనుమతి ఇస్తూ జీవో జారీ చేసింది. మరోవైపు స్పోర్ట్స్ పాలసీపై కూడా మరింత ఫోకస్ పెంచారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కేబీఆర్ పార్క్ జంక్షన్ నుంచి ఐదు అండర్ పాస్ ఫ్లై ఓవర్లు, కేబీఆర్ పార్క్ చుట్టూ రేడియల్ రోడ్ల విస్తరణకు లైన్ క్లియర్ అయింది. %ఖదీ=% పార్క్ చుట్టూ 6 జంక్షన్ల అభివృద్ధికి రేవంత్ సర్కార్ ఆమోదం తెలిపింది. కెబిఆర్ పార్క్ ఎంట్రన్స్ నుండి.. జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్, రోడ్ 45, ఫిలింనగర్, అగ్రసేన్ మహరాజ్ విగ్రహం, బసవతారకం లవైపు అండర్ పాస్ ఫ్లై ఓవర్ల నిర్మాణం చేపడుతారు. రూ.826 కోట్లతో ఆరు జంక్షన్ల అభివృద్ధి చేపట్టనున్నారు. తొలి దశలో 421 కోట్లతో ప్యాకేజీ-1లో జూబ్లిహిల్స్ చెక్ పోస్ట్..కేబీఆర్ పార్క్ ఎంట్రెన్స్ దగ్గర జంక్షన్లను అభివృద్ధి చేస్తారు.యూసఫ్‌గూడ వైపు నుంచి రోడ్డు నెం.45 జంక్షన్ వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్లను నిర్మిస్తారు. కేబీఆర్ ఎంట్రెన్స్ ముగ్ధ జంక్షన్ జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ వరకు 2 లేన్ల అండర్‌పాస్ నిర్మిస్తారు. పంజాగుట్ట వైపు నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు మూడు లేన్ల ఫ్లైఓవర్, కేబీఆర్ ఎంట్రెన్స్ జంక్షన్ నుంచి పంజాగుట్ట వైపు మూడు లేన్ల అండర్ పాస్ ఏర్పాటు చేస్తారు.405కోట్లతో ప్యాకేజీ-2లో.. రోడ్ నెం.45 జంక్షన్‌ను అభివృద్ధి చేస్తారు. రెండో దశలో రోడ్ నెంబర్ 45, ఫిల్మ్ నగర్ జంక్షన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వైపు వరకు అండర్ పాస్ నిర్మిస్తారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి రోడ్ నెంబర్-45 వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్ ఫిలింనగర్ జంక్షన్ 1, అగ్రసేన్ జంక్షన్ నుంచి రోడ్ నెం.45 జంక్షన్ వరకు 2 లైన్ల అండర్‌పాస్ అభివృద్ధి చేస్తారు. ఫిలింనగర్ జంక్షన్ నుంచి అగ్రసేన్ జంక్షన్ వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్ నిర్మాణంతోపాటు మహారాజా అగ్రసేన్ జంక్షన్ 1. క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ నుంచి ఫిలింనగర్ జంక్షన్ వరకు అండర్ పాస్ నిర్మిస్తారు. ఫిలింనగర్ జంక్షన్ నుంచి రోడ్ నెంబర్-12 వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్, క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ 1. కేబీఆర్ పార్కు నుంచి అగ్రసేన్ జంక్షన్ వరకు రెండు లైన్ల అండర్ పాస్ అభివృద్ధి చేస్తారు. అగ్రసేన్ జంక్షన్ నుంచి రోడ్డు నెంబర్-10 వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్ నిర్మిస్తారు. ఇప్పటికే పరిపాలన అనుమతులు వచ్చేశాయి. ఇక పనుల వేగవంతమే తరువాయి. అండర్ పాస్ ఫ్లై ఓవర్లు ,రేడియల్ రోడ్లతో కేబీఆర్ ఏరియా రూపురేఖలు ఇక మరో లెవల్‌గా మారనున్నాయి. మరోవైపు నగరాభివృద్ధి సహా అటు క్రీడాభివృద్ధిపై కూడా ఫోకస్ పెట్టారు సీఎం రేవంత్ రెడ్డి. హైదరాబాద్‌ను అంతర్జాతీయ క్రీడా వేదికగా తయారు చేయడం సహా క్రీడాకారులకు మరింత ప్రొత్సాహం అందించాలనే లక్ష్యంతో స్పోర్ట్స్ పాలసీపై దృష్టిసారించారు సీఎం. క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అందించేలా స్పోర్ట్స్ వర్సిటీ , యంగ్ ఇండియా కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. దక్షిణ కొరియా కోచ్‌లో శిక్షణ ఇప్పిస్తామన్నారు. చెప్పడమే కాదు స్పోర్ట్స్ పాలసీపై ఫుల్‌గా ఫోకస్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి. అద్భుతమైన క్రీడాకారులను తీర్చిదిద్దటంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తెచ్చేలా కొత్త క్రీడా విధానం తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. 2036 ఒలింపిక్స్‌ను దృష్టిలో పెట్టుకొని కొత్త పాలసీలో లక్ష్యాలను నిర్దేశించుకోవాలని చెప్పారు. కొత్త స్పోర్ట్స్ పాలసీ ముసాయిదాపై ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు , ఏపీ జితేందర్ రెడ్డి , తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి , ఉన్నతాధికారులతో సమావేశమై సమీక్షించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వివిధ దేశాలు, ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను ప్రధానంగా చర్చించి పలు సూచనలు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నెలకొల్పనున్న స్పోర్ట్స్ యూనివర్సిటీని యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ గా తీర్చిదిద్దాలని అన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ తరహాలోనే స్పోర్ట్స్ యూనివర్సిటీని పీపీపీ తరహాలో నిర్వహించాలని సూచించారు. ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటు చేసి చైర్మన్‌ను నియమించాలి. యూనివర్సిటీకి స్వయం ప్రతిపత్తి ఉండాలన్నారు. ఈ యూనివర్సిటీలో క్రికెట్, హాకీ, ఫుట్‌బాల్, బాస్కెట్ బాల్, స్విమ్మింగ్, టెన్నిస్, బ్యాడ్మింటన్, షూటింగ్, బాక్సింగ్, రెజ్లింగ్, టేబుల్ టెన్నిస్, అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, అక్వాటిక్స్ లాంటి 14 క్రీడలను స్పోర్ట్స్ హబ్‌లో చేర్చాలని అన్నారు. దాదాపు 70 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న గచ్చిబౌలి స్పోర్ట్స్ స్టేడియం ప్రాంగణంలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించాలని చెప్పారు.

# తెలంగాణ రాష్ట్రంలో రెండ్రోజులు వానలు

**పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ..!!**



**హైదరాబాద్,అక్టోబర్4:** రాష్ట్రంలో రెండ్రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ను జారీ చేసింది. శుక్రవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నాగర్కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ను జారీ చేసింది. శనివారం నిజామాబాద్, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నాగర్కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాలకు ఎల్లో అలర్ట్ను జారీ చేసింది. హైదరాబాద్లో రెండ్రోజుల పాటు మబ్బు పట్టి ఉంటుందని, మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. పొద్దున ఎండ.. సాయంత్రం వానరాష్ట్రంలో పొద్దునంతా ఎండ కొట్టగా.. సాయం త్రం కాగానే ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. హైదరాబాద్ సిటీ సహా పలు జిల్లాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. గురువారం నల్గొండ, నాగర్కర్నూల్ జిల్లాల్లో ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు కురిశాయి. నిజామాబాద్, మెదక్, వికారాబాద్, హైదరాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మహబూబ్నగర్, నారాయణపేట, వనపర్తి, గద్వాల జిల్లాల్లో మోస్తరు వర్షం పడింది. అత్యధికంగా నాగర్కర్నూల్ జిల్లా వేల్తూరులో 8.4 సెంటీమీటర్ల వర్షపాతం రికార్డయ్యింది. నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలో 7 సెంటీ మీటర్లు, ఎర్రారంలో 6.7, కోదండాపురంలో 6.3, సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది.

# నేడు హర్యానా పోలింగ్..

**పోలింగ్ కేంద్రాలవద్ద భారీ భద్రతా ఏర్పాట్లు**

**హర్యానా,అక్టోబర్4:** దేశంలో నేడు మరో రసవత్తర పోరుకు హర్యానా రాష్ట్రం సిద్ధమైంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత జరుగుతున్న ఎన్నికలు కావడంతో దేశ ప్రజల చూపు హర్యానాపై ఫోకస్ మళ్లింది. ఇక్కడ కాంగ్రెస్-బీజేపీ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. హర్యానాలో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఒకే విడతలో సెప్టెంబర్ 5(శనివారం) పోలింగ్ జరగనుంది. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇక పోలింగ్ సిబ్బంది ఈవీఎంలను తీసుకుని పోలింగ్ స్టేషన్లకు చేరుకుంటున్నారు. ఇక ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. హర్యానాలో కాంగ్రెస్-బీజేపీ పోటాపోటీగా ప్రచారం చేశాయి. మరొకసారి అధికారం కోసం బీజేపీ కృషి చేయగా.. అధికారం ఛేజిక్కించుకోవాలని కాంగ్రెస్ శాయశక్తులా ప్రయత్నం చేసింది.

# చత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్...

**36 మంది మావోయిస్టుల హతం**

**మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం**



**ఛత్తీస్‌గఢ్,అక్టోబర్4:** ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో భద్రతా బలగాలు 36 మంది నక్సలైట్లను హతమార్చాయి. శుక్రవారం దంతెవాడ-నారాయణపూర్ జిల్లా సరిహద్దులో పోలీసులకు, నక్సలైట్లకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. సెర్చ్ ఆపరేషన్‌లో ఏకే-47, ఎస్ఎల్ఆర్‌తో పాటు ఇతర ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నారు.అబుజ్మద్‌లో 2 గంటల పాటు అడపాదడపా కాల్పులు జరిగాయి. దీని తర్వాత, కాల్పులు ఆగిపోవడంతో, సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సమయంలో మృతదేహాలు మరియు ఆటోమేటిక్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ఒక రోజు ముందుగానే, నారాయణపూర్ మరియు దంతెవాడ జిల్లాల నుండి సైనికులను నక్సల్ ఆపరేషన్‌కు పంపారు. కాగా, మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రారంభమైన కాల్పులు సాయంత్రం వరకు కొనసాగిన్నట్టు తెలుస్తోంది. కేంద్ర బలగాలు, చత్తీస్‌గఢ్ పోలీసులతో కూడిన సంయుక్త కార్యాచరణ బృందం ఈ కాల్పుల్లో పాల్గొంది. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ డివిజన్‌లో మావోయిస్టులపై సైనికుల యాంటీ నక్సల్ ఆపరేషన్ నిరంతరం కొనసాగుతోంది. ఇందులో భాగంగా శుక్రవారం(అక్టోబర్ 4) నారాయణపూర్, బీజాపూర్ పోలీసులు నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్‌లో భారీ విజయం సాధించారు. ఈ భారీ ఎన్‌కౌంటర్‌లో మంది మావోయిస్టులను సైనికులు హతమార్చారు. ఘటనా స్థలం నుంచి సైనికులు %ూఖ-47, ూా=% వంటి ఆటోమేటిక్ ఆయుధాలను, పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో సైనికులెవరూ మరణించినట్లు సమాచారం లేదు. పెద్ద సంఖ్యలో మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం అందడంతో, స్థానిక పోలీసు బలగాలు, డిఆర్‌జి, పారామిలటరీ బలగాలు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి నక్సలైట్ల స్థావరంపై దాడి చేసి 30 మంది నక్సలైట్లను హతమార్చినట్లు చెబుతున్నారు. మరణించిన మావోయిస్టుల మృతదేహాలతో శనివారం నారాయణపూర్ ప్రధాన కార్యాలయానికి భద్రతా దళాలు చేరుకుంటారని, అక్కడ గత 8 నెలల్లో 165 మంది నక్సలైట్లు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో హతమయ్యారని స్థానిక పోలీసులు చెప్పారు. నారాయణపూర్, దంతేవాడ జిల్లాల సరిహద్దులో నక్సలైట్లు ఉన్నారని సమాచారం అందడంతో భద్రతా బలగాలను నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ కోసం పంపినట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు 36 మంది మావోయిస్టులు హతమయ్యారని, వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఘటనా స్థలం నుంచి భారీ సంఖ్యలో ఆటోమేటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది. ఇరువైపులా కాల్పులు కొనసాగుతున్నాయి.

**ఎల్‌ఏసీ వెంబడి చైనా**

# వేగంగా నిర్మిస్తోంది

**ఎయిర్ చీఫ్ అమర్ ప్రీత్ సింగ్ వెల్లడి**

**న్యూఢిల్లీ,అక్టోబర్4:** వాస్తవాధీన రేఖ వెంబడి, ముఖ్యంగా లద్దాఖ్ సెక్టార్‌లో చైనా వేగంగా మౌలిక వసతులు, నిర్మాణాలు చేపడుతోందని వాయిసేన చీఫ్, ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ శుక్రవారంనాడు తెలిపారు. ఇండియా సైతం అదే స్థాయిలో సరిహద్దుల వెంబడి సౌకర్యాలను అప్‌గ్రేడ్ చేస్తున్నట్టు చెప్పారు. 'ఎయిర్ ఫోర్స్ డే' రానున్న నేపథ్యంలో శుక్రవరంనాడిక్కడ మీడియాతో ఆయన మాట్లాడుతూ, ప్రపంచంలోని వివిధ చోట్ల నెలకొంటున్న ఉద్రిక్తతలు, యుద్ధాలను దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు దేశీయ ఆయుధ తయారీ వ్యవస్థలు ఉండటం చాలా ముఖ్యమని అన్నారు. 2047 నాటికి భారత దళాల వద్ద పూర్తిగా స్వదేశీ ఆయుధాలే ఉండాలన్నారు.మూడు యూనిట్ల ఎస్-400 మిజైల్ సిస్టమ్స్‌ను రష్యా నుంచి దిగుమతి అయ్యాయని, తక్కిన రెండు యూనిట్లను వచ్చే ఏడాది అందజేస్తామని ఆ దేశం వాగ్దానం చేసిందని ఒక ప్రశ్నకు సమాధానంగా ఏపీ సింగ్ తెలిపారు. ఇండియా వద్ద 83 లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఉన్నారు. త్వరలోనే 97 మార్క్ 1, మార్క్ 2 ఎయిర్‌క్రాఫ్ట్ సేకరించనున్నామని చెప్పారు. ఉపరితలం నుంచి గగనతలంలోకి ప్రయోగించే వెళ్లే మీడియం-రేంజ్ సర్ఫేస్-టు-ఎయిర్ మిజైల్స్ (ఎంఆర్ఎస్ఏఎం), ఆకాష్ మిసైల్ సిస్టమ్ ను ప్రవేశపెట్టే ప్రక్రియ జరుగుతోందన్నారు. భారత్ అనవసరంగా దాడులకు వెళ్లదని, మనల్ని వెనక్కి నెట్టే ప్రయత్నం చేసినప్పుడే దానికి దీటుగా స్పందించాల్సి వస్తుందని పరోక్షంగా చైనాను ఉద్దేశించి అన్నారు.

# భారత్ పర్యటనకు రానున్న మాల్దీవుల అధ్యక్షుడు

**ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించె అవకాశం**

మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు భారత్ పర్యటనకు వస్తున్నారు. ద్వైపాక్షిక సంబంధాల కోసం ఆయన ఇండియాలో తొలి పర్యటన చేయబోతున్నారు.జూన్‌లో ప్రధాని మోడీ ప్రమాణస్వీకారానికి వచ్చి వెళ్లిపోయారు. ఇప్పుడు ద్వైపాక్షిక సంబంధాల కోసం భారత్‌లో పర్యటించబోతున్నారు. అక్టోబర్ 6 నుంచి 10 వరకు ఇండియాలో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా భారత్‌లోని పలు ప్రాంతాలను సందర్శించనున్నారు.ప్రధాని మోడీ లక్షద్వీప్ పర్యటన తర్వాత మాల్దీవుల మంత్రులు ఇష్టానుసారంగా నోరుపారేసుకున్నారు. అప్పటి నుంచి ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు తెగిపోయాయి. అంతేకాకుండా భారతీయులు మాల్దీవులు వెళ్లకూడదని నిర్ణయం తీసుకున్నారు. అప్పటినుంచి మాల్దీవుల పర్యాటకంతీవ్రంగా దెబ్బతింటూ వస్తుంది.అంతేకాకుండా ముయిజ్జు చైనాకు అనుకూలంగా వ్యవహరించడం కూడా భారతీ యులకు రుచించలేదు. దీంతో మాల్దీవుల పరిస్థితి దారుణంగా తయారైంది. ఇక గత్యంతరం లేక ముయిజ్జు భారత్‌తో సంబంధాలు పెంచుకునేందుకు తహతహలాడుతున్నారు. దాదాపు ఐదు రోజుల పర్యటన కోసం ముయిజ్జు భారత్‌కు వస్తున్నారు. ఈ పర్యటనలో ప్రాముఖ్యంగా ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు అక్టోబర్ 6 నుంచి 10 వరకు భారత్‌లో పర్యటించనున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖవెల్లడించింది.

# ఉత్తరప్రదేశ్‌లో ఢీకొన్న ట్రక్కు, ట్రాక్టర్

**ప్రమాదంలో 10 మంది కార్మికులు మృతి!**

**మీర్జాపూర్, అక్టోబర్4:** ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్ జిల్లాలో గురువారం అర్ధరాత్రి ట్రక్కు, ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో 10 మంది కూలీలు మరణించారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద వార్త అందిన వెంటనే పోలీసు బృందం ఘటనా స్థలానికి చేరుకుంది. అనంతరం సహాయ, సహాయక చర్యలు ప్రారంభించారు. మిర్జాపూర్ %-% వారణాసి సరిహద్దులోని కచ్వాన్, మీర్జామురాద్ మధ్య జిటి రోడ్డులో తెల్లవారుజామున 1 గంటలకు ప్రమాదం జరిగిందని మిర్జాపూర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పి) అభినందన్ తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ.., భదోహి జిల్లాలో నిర్మాణ పనులు చేసి తిరిగి వస్తున్న ట్రాక్టర్ ట్రాలీలో 13 మంది కార్మికులు ఉన్నారు. వారి వాహనాన్ని వెనుక నుండి ట్రక్కు ఢీకొట్టింది. దాని కారణంగా డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ ట్రాలీలో ప్రయాణిస్తున్న 13 మందిలో 10 మంది మృతి చెందగా, ముగ్గురు గాయపడ్డారు. గాయపడిన వారిని వెంటనే ట్రామా సెంటర్, వారణాసికి పంపారు. అక్కడ వారి పరిస్థితి సాధారణంగా ఉందని సమాచారం. ప్రమాదం తర్వాత ట్రక్కు బాగా దెబ్బతిన్నదని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఏఎస్పీ) ఓపీ సింగ్ తెలిపారు. ఇటాహ్ జిల్లా నుంచి వస్తున్న ట్రక్కులో గాజు షీట్లు లోడ్ చేశారు. ఘటన తర్వాత లారీ డ్రైవర్, సహాయకులు అక్కడి నుంచి పరారయ్యారు. మృతులను భాను ప్రతాప్ (25), వికాస్ కుమార్ (20), అనిల్ కుమార్ (35), సూరజ్ కుమార్ (22), సనోహర్ (25), రాకేష్ కుమార్ (25), ప్రేమ్ కుమార్ (40), రాహుల్ కుమార్, అలియాస్ టిల్లు (26), నితిన్ కుమార్ (22), రోషన్ కుమార్ (17) లుగా గుర్తించారు. ఈ ప్రమాదంలో ఆకాష్ కుమార్, జముని, అజయ్ సరోజ్ గాయపడ్డారు. వీరంతా వారణాసి జిల్లా వాసులు.



# మహేష్ గౌడ్ మృతి బిజెపికి తీరని లోటు

**- బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యుడు చందుపట్ల సత్యపాల్ రెడ్డి**

**- పార్థివ దేహంపై పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళులు**

**తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్ 4:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు బుర్ర మహేష్ గౌడ్ శుక్రవారం ఉదయం గుండెపోటు రావడంతో చికిత్స నిమిత్తం చిట్యాల సివిల్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. కాగా విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు చందుపట్ల సత్యపాల్ రెడ్డి చిట్యాల మండల కేంద్రంలోని తన నివాసం వద్ద ఉన్న పార్థివ దేహానికి పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి..ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుర్ర మహేష్ గౌడ్ మృతి బిజెపి పార్టీకే కాకుండా కుటుంబానికి తీరని లోటని అన్నారు. అలాగే ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయనకు స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం గౌడ సంఘం నాయకులు, గ్రామస్తులు, బంధుమిత్రుల అశ్రునాయాల మధ్య ఆయనకు ఘనంగా అంతిమ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్, చిట్యాల బిజెపి మండల శాఖ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, చిట్యాల గౌడ సొసైటీ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, బిజెపి నాయకులు చెక్క నర్సయ్య, మైదం శ్రీకాంత్, గుండా మణికుమార్, గౌడ సంఘం నాయకులు మంద సుదర్శన్ గౌడ్, వేముల కిరణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కంబాలపల్లి ముద్దు బిడ్డ మాతంగి వీరస్వామికి డాక్టరేట్ ప్రధానం



**తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్ 4:** కంబాల పల్లి ముద్దుబిడ్డ మాతంగి వీరస్వామి కి కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రధానం చేసింది.. అభ్యుదయ కవి,విమర్శకుడు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి, ప్రొఫెసర్ ఎస్వీ సత్యనారాయణ రచనలు- పరిశీలన అనే అంశం పై ప్రొఫెసర్ బన్న అయిలయ్య పర్యవేక్షణలో పరిశోధన చేసిన మాతంగి వీరస్వామి కి కాకతీయ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ ప్రధానం చేసినట్టు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఒక ప్రకటనలో తెలియజేశారు. మాతంగి వీరస్వామి 1987వ సంవత్సరంలో జైళ్ల శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా చేరి అంచెలంచలుగా ఎదిగారు. ప్రస్తుతం అదే శాఖలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా హైదరాబాద్ రేంజ్ డీఐజీ కార్యాలయంలో పనిచేస్తున్నారు, వీరస్వామి ఉమ్మడి వరంగల్ జిల్లా మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామానికి చెందినవారు. ఉద్యోగములో చేరిన తర్వాతనే డిగ్రీ, పీజీ ఎక్స్టర్నల్ గా కాకతీయ విశ్వవిద్యాలయంలోనే పూర్తి చేశారు..

# గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ వాసవి మాత





**తొలి సమయం, పెడన, అక్టోబర్ 04** పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రము లో శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవములు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. రెండవ రోజు శుక్రవారం భక్తులకు గాయత్రీ దేవిగా దర్శనమిచ్చారు. శ్రీ వాసవి మాత ఉదయం తీర్థపు బిందె ఊరేగింపు, గణపతి స్వామికి పూజాభిషేకం,శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామికి అభిషేకం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఉత్సవ విగ్రహానికి పూజ అభిషేకములు, శ్రీ గాయత్రీ దేవి హోమం తదితర కార్యక్రమాలను శుక్రవారం నాడు ఉభయ దాతలైన గార్లపాటి నాగమల్లేశ్వరరావు, అన్నపూర్ణ గార్లపాటి జగన్ మోహన్ రావు, గోమతి గార్లపాటి వెంకట విజయకృష్ణ, లక్ష్మీ వెంకట దుర్గా దంపతులచే శ్రీ వాసవి క్షేత్రం ప్రధానార్చకులు స్వర్ణ సాయిబాబు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి ఆధ్వర్యంలో 80 మంది మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు, సాయంత్రం 6 గంటలకు లలిత పారాయణ చదివారు. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ వాసవి మాతను దర్శించుకున్న భక్తులకు ఉభయ దాతలైన గార్లపాటి నాగమల్లేశ్వర రావు, గార్లపాటి జగన్ మోహన్ రావు కుటుంబ సభ్యులు తీర్థ ప్రసాదములను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షులు తమ్మన వెంకట సుబ్బారావు ప్రధాన కార్యదర్శి కేటీ మురళీకృష్ణ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా, ఉపాధ్యక్షులు కొల్లిపర నరసింహారావు. చిలకల శ్రీనివాస్ గుప్తా, జల్లూరి రాంబాబు కార్యదర్శి జవాజి నాగు కార్యవర్గ సభ్యులు కాలేపల్లి బంగారం సభ్యులు ఉదయగిరి గోపాల్ కొల్లూరి భాస్కర్ భవిరిశెట్టి రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు ఇచ్చిన వాగ్దానం నేరవేర్చిన పోలీస్ కమిషనర్




**తొలి సమయం, హన్మకొండ, అక్టోబర్ 04** ట్రైసిటి పరిధిలోని ఆటో డ్రైవర్లతో ట్రాఫిక్ పోలీసులు అధ్వర్యంలో కొద్ది రోజుల క్రితం ఎర్పాటు చేసిన అవగాహన సదస్సులో ల్కెసెన్స్ లేని ఆటో డ్రైవర్లకు ల్కెసెన్స్ ఇప్పించాల్సిందిగా ఆటో డ్రైవర్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ దృష్టికి తీసుకరావడంతో డ్రైవింగ్ ల్కెసెన్సు లేకుండా సూదీర్ఘ కాలంగా ఆటో నడుపుతున్న ఆటో డ్రైవర్లకు ల్కెసెన్సులు అందించడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ ఆటో డ్రైవర్లకు హామీ ఇవ్వడం జరిగింది. మాట తప్పను...మడిమ తిప్పను అన్నరీతిలో వరంగల్ పోలీస్ కమిషనర్ కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చాలా కాలంగా డ్రైవింగ్ ల్కెసెన్స్ లేని 35మంది ఆటో డ్రైవర్లకు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా కమిషనరేట్ కార్యాలయములో శుక్రవారం లర్నింగ్ ల్కెసెన్స్లను అందజేసారు. ఈ ల్కెసెన్స్ల పంపిణీకి సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రవాణా శాఖ అధికారులు, ఆటో డ్రైవర్లను సమన్వయం చేసుకుంటూ, ల్కెసెన్స్కు కావల్సిన దస్త్రాలను సమకూర్చి ఆటో డ్రైవర్లకు ల్కెసెన్సులు మంజూరు చేయడంలో కృషి చేసిన ట్రాఫిక్ ఏసిపి సత్యనారయణ, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగబాబు, ఎస్.ఐ ఉమాకాంత్తో పాటు సిబ్బందిని పోలీస్ కమిషనర్ ముందుగా అభినందించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాతుడూ కేవలం ఛలాన్లతో వాహనదారులను ఇబ్బంది పెట్టడం ట్రాఫిక్ పోలీసులు అభిమతం కాదని, వాహనదారులతో పాటు, ఆటోల్లో ప్రయాణించే ప్రయాణికులు, ఆటో డ్రైవర్లను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవడం ట్రాఫిక్ పోలీసులు ప్రధాన లక్ష్యమని, రానున్న రోజుల్లో వరంగల్, హనుమకొండ పరిధిలోని ల్కెనెన్స్ లేని ఆటో డ్రైవర్లకు సైతం ల్కెసెన్స్లు అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ ఆటో డ్రైవర్లకు తెలిపారు.

# ఏపీ మహిళలకు దసరా కానుక

**ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణాని ప్రభుత్వం అడుగులు**

**మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రకటించే అవకాశం**

**ఈ నెల 10న చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం!**



**తొలి సమయం అమరావతి,అక్టోబర్4:** టీడీపీ కూటమి ప్రభుత్వం ఏపీ ప్రజలకు దసరా కానుకను ఇస్తుందా అంటే భారీగానే అని ప్రచారం సాగుతోంది. ఈ నెల 10న ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు అని అంటున్నారు. అందులో ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో కొన్నింటిని అయినా దసరా నుంచి అమలు చేయడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తారు అని అంటున్నారు. మహిళలకు దసరా కానుకగా ఉచితంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే వరాన్ని బాబు ఇవ్వబోతున్నారు అని పెద్ద ఎత్తున ప్రచారం అయితే సాగుతోంది. మహిళలకు ఉచిత బస్సు సదుపాయం విషయం మీద మంత్రి వర్గం సీరియస్ గనే చర్చిస్తుంది అని అంటున్నారు. ఇప్పటికే ఆర్టీసీ అధికారుల బృందం కర్ణాటక, తెలంగాణా రాష్ట్రాలలో పర్యటించి వచ్చి మరీ ఒక నివేదికను ప్రభుత్వానికి అందించారు అని అంటున్నారు. ఆ నివేదిక మీద మంత్రి వర్గం కీలకమైన నిర్ణయం తీసుకుంటుంది అని అంటున్నారు. జిల్లా పరిధిలోనే మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పించాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకుంది అని అంటున్నారు. అంటే సొంత జిల్లాలో మహిళలు ఎక్కడ నుంచి ఎక్కడికి అయినా వెళ్లవచ్చు. మరి దీనికి సంబంధించి విధి విధానాలను కూడా ఖరారు చేశారు అని అంటున్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి ఈ చాన్స్ అని అంటున్నారు. పేదరికమే కొలమానంగా ఈ ఉచిత బస్సు సదుపాయాన్ని కల్పించాలా లేక అందరికీ అవకాశం ఇవ్వాలా అన్న చర్చ కూడా ఉంది. అదే సమయంలో కొన్ని బస్సులను మాత్రమే ఫ్రీ సర్వీస్ కోసం రిజర్వ్ చేసి పెడితే మిగిలిన బస్సులలో ఆదాయం వస్తుంది అలాగే ప్రయాణీకులు అందరూ వాటిలో ప్రయాణించేందుకు వీలు ఉంటుందని కూడా ఆలోచిస్తున్నారుట. అదే విధంగా ఈ నెలాఖరున వచ్చే దీపావళి నుంచి ఉచితంగా మహిళలకు మూడు వంట గ్యాస్ సిలిండర్లను కూడా ఇచ్చే పథకానికి ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. ఇక మహిళలు పద్దెనిమిదేళ్ళు నిండితే చాలు నెలకు 1500 రూపాయలు ఇస్తామన్న దాని మీద కూడా మంత్రి మండలి చర్చిస్తుందని అయితే అది మాత్రం ఇపుడే కాదని విధి విధానాలు పూర్తిగా రూపొందించిన మీదటనే నిర్ణయం తీసుకుంటారు అని అంటున్నారు. అదే విధంగా రైతులకు ఏడాదికి ఇరవై వేల రూపాయలు ఇచ్చే పథకాన్ని కూడా పీఎం కిసాన్ పథకంతో జత చేయడం ద్వారా ఆరు వేల రూపాయల భారాన్ని తగ్గించుకుంటూ మిగిలిన మొత్తానికి విడతల వారీగా అందచేయడానికి చూస్తున్నారని చెబుతున్నారు. ఈ పథకాన్ని సంక్రాంతికి అమలు చేసే విషయం కూడా మంత్రి మండలి సమావేశంలో చర్చిస్తారు అని అంటున్నారు. ఇక తల్లికి వందనం పథకం అయితే వచ్చే ఏడాది నుంచి అమలు చేయాలని అనుకుంటున్నారు. ఏది ఎమైనా టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అయ్యేలోపుగా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అన్నీ అమలు చేయాలని పట్టుదలగా ఉన్నారని అంటున్నారు. వైసీపీ నుంచి ఏ ఒక్క విమర్శ రాకుండా ఈ పథకాలను అమలు చేసి తమ సత్తా నిరూపించుకోవాలని టీడీపీ కూటమి చూస్తోంది అని అంటున్నారు. మొత్తానికి ఫ్రీ బస్సు పథకం కనుక దసరాకు అమలు అయితే మహిళలకు పెద్ద బహుమతే బాబు ఇస్తున్నట్లుగా భావించాలి అని అంటున్నారు.

## ఎన్టీఆర్ స్టేడియం అభివృద్ధికి 30 లక్షల మంజూరికి హామీ ఇచ్చిన ఎంపీ బలరాం నాయక్



**తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్ 4 :** ఎన్టీఆర్ స్టేడియం అభివృద్ధికి ఎంపీ బలరాం నాయక్ తన నిధుల నుండి 30 లక్షలు మంజూరు చేస్తానని వాకర్స్ అసోసియేషన్ కు హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ స్టేడియం అభివృద్ధి కొరకు కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఎంపీ బలరాం నాయక్ కు వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎంపీ బలరాం నాయక్ వాకర్స్ సబిప్రాయ మేరకు 30 లక్షలు మంజూరు కి హామీ ఇచ్చారు.. వెంటనే హామీ ఇచ్చిన ఎంపీ బలరాం నాయక్ కు వాకర్స్ అసోసియేషన్ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డోలి సత్యనారాయణ, ముఖ్య సలహాదారులు, మైసాశ్రీనివాస్, అధ్యక్షులు నామిరెడ్డి వెంకటరెడ్డి, కోశాధికారి సామ విష్ణువర్ధన్, కమిటీ సభ్యులు రాచకొండ ఉపేందర , ఆవు నూరి రవి, కాసిం, మేడ వెంకటేశ్వర్లు, రాచకట్ల రవి గంధసిరి మురళి, పూజారి వెంకటేశ్వర్లు, మోహన్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా పిఆర్టియు అధ్యక్షులుగా సంకబద్రి నారాయణ ఏకగ్రీవ ఎన్నిక

**తొలి సమయం మహబూబాబాద్ అక్టోబరు 4:**





జిల్లా పిఆర్టియు అధ్యక్షునిగా సంకబద్రి నారాయణ నిరవధికంగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్ లో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయనను జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నది అదే క్రమంలో మిరియాల సతీష్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు వీరితోపాటు 18 మండలాలకు చెందిన 25 మంది ఉపాధ్యాయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సంకబద్రి నారాయణ మాట్లాడుతూ.. జిల్లా శాఖ అధ్యక్షునిగా మూడవసారి నన్ను ఎన్నుకున్నందుకు నాపై మరింత బాధ్యత పెంచినట్లుగా భావిస్తున్నానని అన్నారు నాకు మూడవసారి అవకాశం ఇచ్చిన పిఆర్టియు ప్రాథమిక సభ్యులకు జిల్లా బాధ్యులకు రాష్ట్ర కార్యవర్గానికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు ఎన్నికకు తోడ్పాటునందించిన రాష్ట్ర శాఖ అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్, మరియు ఎమ్మెల్సీలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో 18 మండలాల అధ్యక్ష కార్యదర్శులు మహబూబాద్ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు బి రాంజీ నాయక్, కాపరబోయిన సుజాత పిఆర్టియు రాష్ట్ర బాధ్యులు ఈ మురళీధర స్వామి బి గీత, కల్లెం వెంకటరెడ్డి, గుగులోత్ హాలియా నాయక్, మహమూద్ అలీ, కోట కనకయ్య, దేశపోయిన వెంకన్న, పి లక్ష్మారెడ్డి, పి ప్రవీణ్ కుమార్, హెచ్ శంకర్, కే నాగరాజు, ఓ సుశీల జి భవాని బి కౌసల్య డి శేఖర్ వై అశోక్ వీరన్న భోజనం తదితరులు పాల్గొన్నారు.

## మల్సాని బ్రదర్స్‌కు ఆకుతోట ఆత్మీయ పరామర్శ




**తొలి సమయం జయశంకర్ భూపాలపల్లి 4:** మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మల్సాని బాపురావు, మల్సాని రాజేశ్వరరావుల తల్లి మల్సాని ప్రమీల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా తన అనుచరుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి శుక్రవారం మల్సాని బ్రదర్స్ ను ఆత్మీయంగా పరామర్శించి..ఓదాచారు ఈ సందర్భంగా మృతి చెందిన మల్సాని ప్రమీల ఆత్మకు శాంతి చేకూరాలని, స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు దుర్గం సురేష్ గౌడ్, పడిదల నర్సింగారావు, ఆకుతోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతులు చుక్కల ఉదయ్ చందర్ కుటుంబానికి అండగా ఉంటాం

**ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్**

**తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్ 4:** ఇటీవల మృతి చెందిన రాష్ట్ర అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్ కుటుంబాన్ని ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ తో పాటుగా ఎంపీ బలరాం నాయక్, శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ లు పరామర్శించారు.. ముందుగా ఉదయ్ చందర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో.. మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్, మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు అంజయ్య, కొరివి మండల నాయకులు శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



తొలి సమయం
శనివారం, అక్టోబర్ 05, 2024

# మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**





**తొలి సమయం, హన్మకొండ,అక్టోబర్ 04**
రాష్ట్రంలోని మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం నుండి వంద శాతం సబ్సిడీపై వచ్చిన చేపపిల్లలను వడ్డేపల్లి చెరువులో విడుదల చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రాయితీ చేప పిల్లలను అధికారులు, మత్స్యకారుల సమక్షంలో చెరువులోకి విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో 700 పైగా చెరువులు ఉండేవని, ఈసారి 811 చెరువులలో ప్రభుత్వం వంద శాతం రాయితీపై చేప పిల్లలను విడుదల చేస్తుందన్నారు. వడ్డేపల్లి సహా హనుమకొండ లోని నాలుగు చెరువులలో నాలుగున్నర లక్షల చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మొదటి విడతగా 50% చేప పిల్లలు ప్రభుత్వం నుండి రాయితీగా వచ్చాయని, మిగతా 50 శాతం అక్టోబర్ నెలలోనే పూర్తిస్థాయిలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం పూర్తి చేస్తుందన్నారు. మత్స్యకారులకు ప్రమాద బీమా కింద ఐదు లక్షల రూపాయలను ప్రభుత్వం వర్తింపజేస్తుందన్నారు. చెరువులు, కుంటలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చాలావరకు చెరువులు కబ్జాకు గురైన విషయం అందరికీ తెలుసునని పేర్కొన్నారు. ప్రజలు సహకరిస్తేనే చెరువులు, కుంటలు కబ్జా కాకుండా కాపాడుకోగలుగుతామని అన్నారు. ప్రజలు సహకరిస్తే భవిష్యత్ తరాలకు అందించిన వారమవుతామన్నారు. మత్స్యకార సంఘాలు కూడా చెరువులు, కుంటలు కబ్జా కాకుండా చూడాలన్నారు. చెరువులు, కుంటలు కబ్జా కాకుండా ప్రతి ఒక్క పౌరునిపై బాధ్యత ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెరువులు, కుంటలను కాపాడేందుకు కృతనిశ్చయంతో ఉందన్నారు. కాకతీయుల కాలం నుండి వరంగల్ లో గొలుసు కట్టు చెరువులకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని పేర్కొన్నారు. మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతో వారిపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా ఉండేందుకు ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం నుండి చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ కార్యక్రమాన్ని మత్స్యకార కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మత్స్యకారులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం వివిధ పథకాలను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అదనపు సంచాలకులు శంకర్ రాథోడ్, జిల్లా మత్స్య సహకార సంఘం చీఫ్ ప్రమోటర్ మల్లేశం, జిల్లా మత్స్య అధికారి నాగమణి, మత్స్య సహకార సంఘం ప్రతినిధులు , స్థానిక మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు







**తొలి సమయం, వాజేడు,అక్టోబర్ 04**
ములుగు జిల్లా వాజేడు మండలంలోబతకమ్మ సంబరాలు గ్రామ గ్రామాన జరుగుతున్నాయి.వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారులు ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో. విజయ్,సూపర్ సూపర్వైజర్ వైద్యాధికారులు, కొమరం మహేంద్ర, మధుకర్, మాతా శిశువు సంరక్షణ వైద్యాధికారియోహిత, పల్లె దవాఖాన వైద్యాధికారి గ్యానస సిబ్బంది వెంకటరమణ,కోటిరెడ్డి, శేఖర్,లకం,ప్రశాంత్,రజనీకాంత్, సత్య నాగవేణి, ఛాయాదేవి, రాజేశ్వరి,లలిత కుమారి,కన్యాకుమారి,అనుష,మౌనిక, ఆశా కార్యకర్తలు, సరిత, శాంత కుమారి, దేవి,శివకుమారి, అరుణ,లక్ష్మి, జ్యోతి, నాగలక్ష్మి,నాగమణి, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**తొలి సమయం, హన్మకొండ, అక్టోబర్ 04**
ఖరీఫ్ సీజన్ సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వివిధ శాఖల అధికారులు సమన్వయంతో సాఫీగా సాగేటట్టు పటిష్ట చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఖరీఫ్ సీజన్లో రైతుల నుండి కొనుగోలు చేసే ధాన్యం ప్రక్రియకు సంబంధించి వ్యవసాయ, పౌర సరఫరాలు, డీఆర్డీవో ఐకేపీ, మార్కెటింగ్, తూనికలు-కొలతలు, రవాణా, తదితర శాఖల అధికారులతో పాటు రైస్ మిల్లుల ప్రతినిధులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి ఏవైన ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ను ఏర్పాటు చేసి ఫిర్యాదులు స్వీకరించాలన్నారు. వాటికి సంబంధించిన వివరాలతో నివేదికను అందజేయాలన్నారు, టాస్క్ ఫోర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ కమిటీ ఏర్పాటు చేయాలని, సమస్యల పరిష్కారానికి కమిటీ చర్యలు చేపడుతుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి నిర్వాహకులకు శిక్షణ ఇవ్వాలని పేర్కొన్నారు. కింది స్థాయి వరకు ధాన్యం కొనుగోలు నిర్వహణ సంబంధించిన అంశాలు తప్పకుండా తెలియాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు అదనంగా కావాల్సి వస్తే వాటి వివరాలను అందజేయాలన్నారు. పేమెంట్ ఆలస్యం కాకుండా అధికారులు డేటా ఎంట్రీ కోసం ఆపరేటర్లను ఏర్పాటు చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సన్న, దొడ్డు రకం దాన్యం కొనుగోలు సందర్భంగా వాటిని వేరువేరుగా ఉంచాలని. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో టోల్ ఫ్రీ నెంబర్ తెలిపేలా బ్యానర్ ని ఏర్పాటు చేయాలన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తేమ శాతాన్ని కొలవాలని, ప్యాడి క్లీనర్ ఉండాలని, తాగునీరు, టెంటు తప్పనిసరిగా ఉండాలన్నారు. 33 రకాల ధాన్యం కొనుగోలుకు సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఒక డిగ్రీ ఉత్తీర్ణత కలిగిన వ్యక్తిని నియమించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. రెవెన్యూ డివిజన్ పరిధిలో హార్వెస్టర్ యజమానులతో సమావేశాన్ని నిర్వహించాలని ఆర్టీవోలకు కలెక్టర్ సూచించారు. వ్యవసాయ, పౌర సరఫరాల, రవాణా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ధాన్యం నింపిన సంచులలో సన్న రకానికి ఎర్ర ధారం, దొడ్డు రకానికి ఆకు పచ్చ ధారంతో కుట్టు వేయాలని అన్నారు. ధాన్యము కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ కె. నారాయణ, డిఆర్డీవో నాగ పద్మజ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఉమారాణి, ఇతర శాఖల అధికారులు, తహసిల్దార్లు , పలు రైస్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ ప్రావీణ్య









**తొలి సమయం, హన్మకొండ, అక్టోబర్ 04**
ప్రభుత్వ పథకాల వర్తింపునకు ఫ్యామిలీ డిజిటల్ కార్డులకు కోసం చేపట్టిన సర్వేను సమగ్ర వివరాలతో వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.హనుమకొండ జిల్లా పరకాల మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో పైలట్ ప్రాజెక్టుగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే కొనసాగుతుండగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆ ప్రాంతంలో సాగుతున్న సర్వే వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఆధారంగానే ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. పైలట్ ప్రాజెక్టుగా గుర్తించిన ప్రాంతాల్లో సర్వేను ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వేకు సంబంధించి అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. అదేవిధంగా యూపిహెచ్ సి నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని డిఎంహెచ్ఓ డాక్టర్ లలితాదేవి, అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. స్థలానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ, మున్సిపల్ కమిషనర్ నరసింహ,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నీటి సరఫరాలో అవాంతరాలు లేకుండా చూడండి

**నగర మేయర్ గుండు సుధారాణి**

**దేశాయి పేట ఫిల్టర్ బెడ్ ఆకస్మిక తనిఖీ**





**తొలి సమయం, వరంగల్, అక్టోబర్ 04**
నీటి సరఫరా లో అవాంతరాలు లేకుండా చూడాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శుక్రవారం దేశాయి పేట లోని ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ ను మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేసి నీటి సరఫరా తీరు నీటి నాణ్యత నిర్ధారణ ను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధర్మా సాగర్ నుండి వచ్చే నీటిలో (రావాటర్) మలినాలు తొలగించడానికి అందులో కలిపే రసాయనాల మోతాదును మేయర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీటి లో మురికిసాంద్రత పెరిగినందున ఆలం తో పాటు క్లోరిన్ యొక్క డోసు పెంచి శుద్ధికరించాలని నీటి నాణ్యత ఆధారంగా కార్బన్ ను జత చేయాలని సూచించిన మేయర్ ప్రజలకు నీటి సరఫరా లో ఇబ్బందులు లేకుండా స్వచ్ఛమైన త్రాగు నీరు అందేలా చర్యలు చేపట్టాలని మేయర్ అన్నారు. అంతకు ముందు నీటి నాణ్యత నిర్ధారణకు నిర్వహించిన పరీక్షలను మేయర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఈ ఈ శ్రీనివాస్, డి ఈ లు రంగారావు, కృష్ణమూర్తి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య కార్మికులను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**పెరిగే చేపల్ని పంపిణీ చేస్తున్నాం**

**జిల్లాలో చేపల పెంపకానికి ప్రత్యేక కార్యాచరణ**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**



**తొలి సమయం, ములుగు,అక్టోబర్ 04**
ములుగు జిల్లాలో సమృద్ధిగా చెరువులు, కుంటలు, సరస్సులు పెద్దగా ఉన్నాయని చేపల పెంపకానికి జిల్లా ప్రాంతం ఎంతగానో ఉపయోగపడుతుందని, మత్స్యకారులను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మత్స్యకారులను ఆదుకోవడంలో గత ప్రభుత్వం విఫలమైందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్య చరణతో చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ ముందుకు పోతున్నారని అన్నారు. శుక్రవారం ములుగు మండలం జాకారం గ్రామంలోని ఊర చెరువులో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, మత్స్యకార సహకార సంఘాల సంస్థ చైర్మన్ మెట్టు సాయికుమార్ లతో కలిసి చేప పిల్లలను చెరువులో వదిలారు. శుక్రవారం నాడు 18.700 (80-100%ఎఎ ంఱఓవ%) చేప పిల్లలు కెట్లు, రవ్వ, మెరిగే అను మూడు రకాల చేపపిల్లలన విడుదల చేయడం చిరిగింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని, దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువులో చేపలను పెంచడానికి చేప పిల్లలను ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో పంపిణీ చేస్తున్నదని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక పండుగలా జరుపుతున్నదని, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో అధిక మొత్తంలో చేపలు పెంపకం చేయడానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో చేప పిల్లలను పంపించేసిందని అన్నారు. జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో గిరిజనులు చెరువులలో కుంటలలో చేపలు పెంచడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి ఇప్పటికే చేప పిల్లలను పంపించేసింది అని అన్నారు. ఎదుగుతున్న నాయకులను ఏ తరహాలో చూస్తారో అదే తరహాలో చేపలను పెంపకం చేయాలని, పెరిగిన చేపలను అమ్మకం చేసి మత్స్యకారులు ఆర్థికంగా బలోపితం కావాలని కోరారు. వచ్చే సంవత్సరం జూలై, ఆగస్టు మాసంలలో చేప పిల్లల కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని మంత్రి హామీ ఇచ్చారు. మత్స్యకారుల కోసం మండల, జిల్లా కేంద్రాల్లో భవన నిర్మాణ ల కోసం ప్రణాళిక సిద్ధం చేశామని, చేపల వేట కోసం వెళ్లిన మృత్యువాత పడిన మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటున్నదని అన్నారు. గత ప్రభుత్వ%శీ% మత్స్యకారులను ఆదుకోవడంలో విఫలమైందని, ముదిరాజులు రాజకీయంగా ఎదగడానికి ఎంపీ, ఎమ్మెల్యే సీట్లను కేటాయించి సభలకు పంపించిందని సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, ఎంపీడీవో రామకృష్ణ, మత్స్యశాఖ అధికారి అవినాష్, మత్స్యకార కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టకూడదు : సుప్రీంకోర్టు

**ప్రజాస్వామ్య దేశాల్లో భావవ్యక్తీకరణ స్వేచ్ఛను గౌరవించాలి**

**న్యూఢిల్లీ,అక్టోబర్ 04**
భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(a) జర్నలిస్టుల హక్కులకు రక్షణ ఉంటుందని తెలిపింది. ప్రభుత్వంపై విమర్శనాత్మక కథనాలు రాస్తే జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టడం సరికాదని సుప్రీంకోర్టు పేర్కొంది.ఇలా చేయడం వల్ల భావా ప్రకటనా స్వేచ్ఛకు విఘాతం కలిగించడమే అని తెలిపింది. ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వార్తలు రాసే జర్నలిస్టులపై కొందరు క్రిమినల్ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తుంటారు.అయితే దీనికి సంబంధించి సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ప్రభుత్వంపై విమర్శనాత్మక కథనాలు రాస్తే జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టడం సరికాదని పేర్కొంది.ఇలా చేయడం వల్ల భావా ప్రకటనా స్వేచ్ఛకు విఘాతం కలిగించడమే అని తెలిపింది.తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ ఓ జర్నలిస్టు అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ సందర్భంగానే సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.ఈ కేసులో ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోకుండా ఆ జర్నలిస్టుకు మధ్యంతర రక్షణ కల్పించింది. ఇక వివరాల్లోకి వెళ్తే... ఉత్తర్ప్రదేశ్‌లోని అభిషేక్ ఉపాధ్యాయ్ అనే జర్నలిస్ట్ ప్రభుత్వ పాలనా విభాగంలో కుల సమీకరణలకు సంబంధించి ఓ కథనం రాశారు.ఈ వ్యవహారంపై యూపీ పోలీసులతో పాటు మిగతా ప్రాంతాల్లో కూడా కేసులు నమోదయ్యాయి. వీటిని కొట్టివేయాలని కోరుతూ అభిషేక్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.దీనిపై విచారించిన ధర్మాసనం...ప్రభుత్వాన్ని విమర్శిస్తూ కథనాలు రాసినంత మాత్రాన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టకూడదనివ్యాఖ్యానించింది. ప్రజాస్వామ్య దేశాల్లో భావవ్యక్తీకరణ స్వేచ్ఛను గౌరవించాలని చెప్పింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(a) జర్నలిస్టుల హక్కులకు రక్షణ ఉంటుందని తెలిపింది. కేవలం జర్నలిస్టులు రాసిన కథనాలను విమర్శలుగా భావించి...వాళ్లపై క్రిమినల్ కేసులు పెట్టకూడదని పేర్కొంది.ఈ క్రమంలో ఉత్తర్ప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిన సుప్రీం ధర్మాసనం..తదుపరి విచారణను నవంబర్ 5 కు వాయిదా వేసింది.

# లడ్డు కల్తీ విషయంలో ఆధారాలను వెలికి తీయాలి

- స్వతంత్ర దర్యాప్తు టీం ను ఏర్పాటు చేయండి
- ఐదుగురు సభ్యులతో కూడిన సిట్ అవసరం
- తిరుమల లడ్డూపై సుప్రీం కీలక నిర్ణయం
- సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన సీఎం చంద్రబాబు

**అమరావతి,అక్టోబర్4:** తిరుమల శ్రీవారి లడ్డు విషయంలో సుప్రీంకోర్టు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేయడమే కాకుండా కీలక ఆదేశాలు జారీ చేసింది. తిరుమల శ్రీవారి లడ్డు విషయంలో శుక్రవారం సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా దాదాపు రెండు గంటల పాటు విచారణ జరిగింది. అనంతరం సుప్రీంకోర్టు లడ్డు విషయంలో కీలక ఆదేశాలు జారీ చేసింది. తిరుమల శ్రీవారి లడ్డు కల్తీ వ్యవహారంలో నిజానిజాలు తేల్చేందుకుగాను... స్వతంత్ర దర్యాప్తు టీం ను ఏర్పాటు చేయాలని.. స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఐదుగురు సభ్యులతో కూడిన సిట్ ను ఏర్పాటుచేసి... తిరుమల శ్రీవారి లడ్డు కల్తీ విషయంలో ఆధారాలను.. వెలికి తీయాలని స్పష్టం చేసింది. ఐదుగురు సభ్యులలో... ఇద్దరు సిబిఐ ఆఫీసర్లు ఉండాలని పేర్కొంది. అలాగే సిట్ నుంచి అంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఇద్దరు అధికారాలు ఉండాలని తెలిపింది. ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ నుంచి కూడా ఒక నిపుణులు కచ్చితంగా ఉండాలని పేర్కొంది. మొత్తం ఐదుగురు సభ్యులతో ఈ సిట్ ఏర్పాటు కావాలని.. సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఇక ఈ విచారణ సిబిఐ డైరెక్టర్ పర్యవేక్షణలో.. మాత్రమే జరగాలని తెలిపింది. ఈ సిట్ విషయంలో ఎవరు జోక్యం చేసుకోకూడదు అని... స్పష్టమైన వ్యాఖ్యలు చేసింది. ఈ తిరుమల శ్రీవారి వ్యవహారం పొలిటికల్ డ్రామాగా మారాలని... తమ కోరుకోవడం లేదని సుప్రీంకోర్టు వెల్లడించడం గమనార్హం. రాజకీయంగా తిరుమలతిరుపతి లడ్డు విషయంలో వాఖ్యలు చేయొద్దు కూడా వెల్లడించింది సుప్రీం కోర్టు. ఇకతిరుమల శ్రీవారి లడ్డూ వివాద పిటీషన్ పై సుప్రీం కోర్టులో... టిటిడి తరపున సిద్ధార్థ లూద్రా, ఏపి ప్రభుత్వం తరపున ముకుల్ రోత్గి వాదనలు వినిపించారు. టిటిడి మాజీ ఛైర్మన్, రాజ్యసభ సభ్యులు వై.వి. సుబ్బారెడ్డి తరపున కపిల్ సిబల్ వాదనలు వినిపించడం జరిగింది. సుబ్రహ్మణ్యస్వామి స్వయంగా తానే వాదనలు వినిపించారు. అయితే.. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై వైసీపీ సంబరపడిపోతుంది. కాగా అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పును ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్వాగతించారు.సిట్ (స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్) ఏర్పాటు నిర్ణయాన్ని ఆయన అభినందించారు. ఈ మేరకు, చంద్రబాబు "ఎక్స్" (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ, "తిరుపతి లడ్డూ కల్తీ వ్యవహారంపై దర్యాప్తుకు సీబీఐ, ఏపీ పోలీసులు, ఎఫ్ఎస్ఎస్ఏఐ అధికారులతో కూడిన సిట్‌ను ఏర్పాటు చేస్తూ సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలను స్వాగతిస్తున్నాను. సత్యమేవ జయతే. ఓం నమో వేంకటేశాయ" అని ట్వీట్ చేశారు. ఈ తీర్పు సత్యం , న్యాయాన్ని సమర్థించడంలో కీలకమైన అడుగు అని, అన్ని సంబంధిత పక్షాల సమర్థనంతో దర్యాప్తు జరగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# త్రేతా యుగం నుంచి సనాతన ధర్మం..

**- తానే కనిపెట్టినట్లు పవన్ వ్యవహారిస్తున్నారు - మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి**

**అమరావతి,అక్టోబర్4:** గత ప్రభుత్వంలో 4 నెలల్లో 4 లక్షల ఉద్యోగాలు కల్పించింది.. కానీ, నేటి ప్రభుత్వంలో ఊరికో మద్యం షాపు అంటూ ఫైర్ అయ్యారు వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి.. అన్నమయ్య జిల్లా రాయచోటిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇంత ఎక్కువగా ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వాలు లేవు%ొ% ఒక్క ఉద్యోగ కల్పన లేదు, వున్న ఉద్యోగస్తులను తొలగిస్తుంది నేటి ప్రభుత్వం అని దుయ్యబట్టారు.. గత ప్రభుత్వంలో గాంధీ జయంతికి సచివాలయ, వాలంటీర్ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యానికి పునాది అయ్యిందన్నారు.. నేటి ప్రభుత్వంలో ఊరికో మద్యం షాపు.. ప్రస్తుత ప్రభుత్వం సచివాలయ, వాలంటరీ వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు.త్రేతాయుగం నుంచి సనాతన ధర్మం నడుస్తోంది.. నేడు సనాతన ధర్మాన్ని తానే కనిపెట్టినట్లు పవన్ కల్యాణ్ వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు శ్రీకాంత్ రెడ్డి.. సనాతన ధర్మం గురించి ఎవరు కించపరిచిన దాఖలాలు లేవు.. సనాతన ధర్మం పవన్ కు ఎందుకు గుర్తొచ్చింది..? గతంలో కులాల, మతాల మధ్య చిచ్చు పెట్టేవారు.. ఇప్పుడు మతాల మధ్య చిచ్చు పెడుతున్నారు.. అని దుయ్యబట్టారు.. నేడు రాష్ట్రంలో ఒక పక్క అతివృష్టి, మరోపక్క అనావృష్టి సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించకుండా డైవర్షన్ పాలిటిక్స్ కు తెరలేపారు.. ఖరీఫ్ కు రైతు భరోసా ఇవ్వలేదు.. అనావృష్టితో సతమవుతున్న రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.. గత ప్రభుత్వం కడప కొప్పర్తికి %మీావీజు% ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ తీసుకొచ్చింది.. నేడు ప్రభుత్వం %మీావీజు% ను, రాయలసీమలో లా యూనివర్సిటీని శ్రీబాగ్ వడంబడిక ప్రకారం ఉండాల్సిన హైకోర్టును ఇక్కడ లేకుండా తరలిస్తున్నారు.. రాయలసీమను అన్ని విధాల నిర్లక్ష్యం చేస్తున్నారు.. రాజకీయ నాయకులకు ఎవరి ప్రాంతాలపై వారికి మక్కువ ఉంటుంది.. అయినప్పటికీ అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందన్నారు.ఇక, ఉద్యోగస్తులకు ఇవ్వాల్సిన పీఆర్సీని వెంటనే ఇవ్వాలని కోరారు గడికోట.. ఉద్యోగస్తులకు జగన్ ప్రభుత్వం ఐఆర్ ప్రకటించింది.. కానీ, ఉద్యోగస్తులకు, రైతులకు, మహిళలకు, యువతకు గత నాలుగు నెలలుగా చేసింది ఏమీ లేదని విమర్శించారు.. అమ్మ ఒడి లేకపోవడం వల్ల 24 శాతం బడులలో హాజరు సంఖ్య పడిపోయింది.. పోలవరం విషయంపై నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక చూస్తే చంద్రబాబు ఎంత నిర్లక్ష్యం చేశారో తెలుస్తోంది.. స్పిల్ వే పూర్తి చేయకుండానే మెయిన్ ప్రాజెక్ట్ చేపట్టడం వల్ల 2018 లో వరదల్లో కొట్టుకుపోయింది.. సమస్యలు వచ్చినప్పుడు కోసం వాటి పరిష్కారం కోసం చొరవ చూపకుండా సున్నితమైన అంశాలను తెరపై తెచ్చి డైవర్షన్ పాలిటిక్స్ కు తెర తీస్తున్నారు.. తిరుమల లడ్డూ విషయంలో కూడా చంద్రబాబుకు సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసింది.. ఉచిత ఇసుక అన్నారు.. అది అందక నేడు భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. శాంతి భద్రతల విషయంలో నందికొట్కూరు సంఘటన పరిష్కారం కాకమునుపే పుంగనూరులో పసి పాపను దారుణంగా చంపేశారు అంటూ మండిపడ్డారు వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి..

# పార్టీ శ్రేణులతో జగన్మోహన్ రెడ్డి వరుస సమావేశాలు

## రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులపై చర్చ



**అమరావతి,అక్టోబర్4:** వైసీపీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి గత మూడు రోజులుగా పార్టీ శ్రేణులతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. తాజాగా పార్టీ సీనియర్ నేతలతో జగన్ తాడేపల్లిలో సమావేశమై రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఏయే జిల్లాల్లో ముఖ్య నాయకులు పార్టీ వీడారు, రానున్న రోజుల్లో పార్టీని వీడనున్న నేతలు ఎవరనే విషయాన్ని జగన్ సీనియర్లను అడిగి తెలుసుకున్నట్లు తెలుస్తోంది. వీలైనంతవరకు పార్టీని వీడకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని సూచించినట్లు సమాచారం. మరోవైపు పార్టీలో మండలస్థాయి నాయకుల నుంచి జిల్లా స్థాయి నాయకుల వరకు చాలామంది అసంతృప్తితో ఉన్నారనే విషయాన్ని నాయకులు జగన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. సీనియర్ నేతలు కొందరు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని, దీంతో క్షేత్రస్థాయి కేడర్ సైతం ముందుకు రావడం లేదని చెప్పగా.. ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని ప్రోత్సహించాలని, యాక్టివ్‌గా ఉండే నాయకులకు పార్టీలో పదవులు ఇద్దామని జగన్ చెప్పినట్లు చర్చ జరుగుతోంది. అదే విధంగా పార్టీ అంతర్గత వ్యవహారాలపై సీనియర్ నేతలతో జగన్ చర్చించారట. కూటమి ప్రభుత్వంపై విమర్శల విషయంలో వేగం పెంచాలని జగన్ సీనియర్ నేతలతో చెప్పినట్లు తెలుస్తోంది. ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగేలా అవసరమైతే అసత్య ప్రచారానికి వెనుకాడవద్దని దిశానిర్దేశం చేశారనే ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతానికి కూటమి ప్రభుత్వంపై ప్రజలు సంతృప్తిగానే ఉన్నట్లు వైసీపీలోనే కొందరు సీనియర్ల చర్చించుకుంటున్న నేపథ్యంలో.. ప్రభుత్వాన్ని టార్గెట్ చేయాలని, ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కాకపోయినా హామీల విషయంలో విఫలమైందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని జగన్ చెప్పారట. లడ్డూ వివాదంలో వైసీపీ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగిన నేపథ్యంలో.. ఈ వివాదంలో కూటమి ప్రభుత్వాన్ని దోషిగా చూపించే ప్రయత్నం చేయాలనే విషయం చర్చించినట్లు తెలుస్తోంది.సార్వత్రిక ఎన్నికల్లో జగన్ అవలంభించిన విధానాలు, వైఖరి కారణంగానే ప్రజలు ప్రతిపక్ష హోదా లేకుండా 11 సీట్లకు పరిమితం చేసినప్పటికీ వైసీపీ అధ్యక్షుడి తీరు మారనట్లు తెలుస్తోంది. వైసీపీ అరాచక పాలనకు స్వస్తి పలకాలనే ఉద్దేశంతో ప్రజలు కసిగా ఓటు వేసినట్లు ఎన్నికల ఫలితాలు స్పష్టంచేశాయి. ఇప్పటికైనా తీరు మార్చుకుని.. విపక్ష పార్టీగా నిర్మాణాత్మక పాత్రను పోషించాల్సి ఉండగా.. ఆ విధమైన ప్రయత్నం చేయడం మానేసి కూటమి ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేయడం ద్వారా ప్రజల దృష్టిని మరల్చేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. జగన్ వైఖరి నచ్చక ఎంతోమంది సీనియర్ నేతలు, మాజీ మంత్రులు వైసీపీని వీడినా.. జగన్ తన తప్పులను సరిదిద్దుకోకుండా పాత పద్ధతులతోనే ముందుకెళు_తున్నట్లు పార్టీ నాయకులే చర్చించుకుంటున్నారు.

# ఆర్థికంగా వెనుకబడిన నిరుద్యోగులకు కొత్త పథకం!

**- ఉద్యోగశిక్షణతోపాటు ప్రతినెల రూ.5000 ఆర్థికసాయం - కీలక నిర్ణయం దిశగా కేంద్ర ప్రభుత్వం**

**న్యూఢిల్లీ,అక్టోబర్4:** కేంద్ర ప్రభుత్వం దేశంలోని నిరుద్యోగులకు శుభవార్త తెలిపింది. దేశంలో ఆర్థికంగా వెనుకబడిన నిరుద్యోగుల కోసం కొత్త పథకం ప్రారంభించింది. పిఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ పేరుతో ప్రతినెలా నిరుద్యోగులకు రూ.5000 ఆర్థిక సాయం అందించనుంది. కార్పొరేట్ అఫైర్స్ మంత్రిత్వశాఖ ఈ పథకం కింద నిరుద్యోగులకు కంపెనీలలో ఆర్థికంగా వెనుకబడిన నిరుద్యోగులకు ఇంటర్న్‌షిప్ అందిస్తోంది. దేశంలో నిరుద్యో సమస్యకు పరిష్కరించే క్రమంలో కేంద్ర ప్రభుత్వం పిఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ తీసుకువచ్చింది. 2024 లో కేంద్ర బడ్జెట్ లో ఈ పథకం గురించి ప్రభుత్వం ప్రకటించింది. ఇండియాలోని టాప్ 500 కంపెనీలలో దేశంలోని 500 మంది నిరుద్యోగ యువతకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పిస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ కోటి మంది నిరుద్యోగులకు పథకం కింద ఒకసారి రూ.6000, ఆ తరువాత ప్రతినెలా రూ.5000 ఇంటర్న్‌షిప్ ని ఆర్థిక సాయంగా అందజేస్తామని వెల్లడించారు. ఈ పథకం దశల వారీగా అమలు జరుగుతుంది. మొదటి దశ రెండు సంవత్సరాలు, రెండో దశ మూడు సంవత్సరాల వరకు ఉంటుంది. పిఎం ఇంటర్న్‌షిప్ పథకం ప్రక్రియ, అర్హత పిఎం ఇంటర్న్‌షిప్ పథకం ప్రకారం.. ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలు యువతకు ఇంటర్న్‌షిప్ లోని 10 శాతాన్ని చెల్లిస్తాయి. కంపెనీలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సియస్ఆర్)లో భాగంగా కంపెనీలో ఈ బాధ్యతను నిర్వర్తిస్తున్నాయి. ఈ పథకం ద్వారా ఇంటర్న్‌షిప్ పొందాలనుకునే నిరుద్యోగులు ఆన్‌లైన్ పోర్టల్ లో అప్లై చేసుకోవచ్చు. త్వరలోనే ఈ పోర్టల్ అందుబాటులోకి రానుంది. ఈ ఇంటర్న్‌షిప్ పథకం ద్వారా ఉద్యోగం పొందాలనుకునే వారి వయసు 21 సంవత్సరాల నుంచి 24 సంవత్సరాల మధ్య ఉండాలి. చదువు పూర్తి చేసినవారికి మాత్రమే ఈ పథకం కోసం అప్లై చేసుకోవాలి. అయితే ఐఐఎం, ఐఐటి, ఐఐఎస్ఈఆర్ లాంటి ఉన్నత విద్యాసంస్థల్లో చదివిన వారికి ఈ పథకం వర్తించదు. పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసినవారు, ఐటిఐ, పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తి చేసినవారు ఈ పథకానికి అర్హులు. విద్యార్థులకు క్లాస్ రూమ్ చదువులతో పాటు కంపెనీలలో ప్రాక్టికల్ ఉద్యోగ అనుభవం ఈ ఇంటర్న్‌షిప్ ద్వారా లభిస్తుంది. ఈ పథకం కోసం అక్టోబర్ రెండో వారంలో ప్రభుత్వం అన్ లైన్ పోర్టల్ ప్రారంభించబోతోంది. ఈ పథకంల ప్రభుత్వంతో ఒప్పందం ఉన్న కంపెనీలు ఈ ఆన్‌లైన్ పోర్టల్ లో ప్రత్యేకంగా డాష్ బోర్డ్ కేటాయిస్తాయి. అందులో ఇంటర్న్‌షిప్ అవకాశాలు, కంపెనీ లొకేషన్, ఉద్యోగం కావాల్సిన విద్యార్హత, ఇంటర్న్‌షిప్ కు లభించే సదుపాయాలు.. ఇలా అన్ని వివరాలుంటాయి. పోర్టల్ అభ్యర్థుల తమ వివరాలు నమోదు చేస్తే.. అదే రెజ్యూమ్ కూడా తయారు చేస్తుంది. ఇంటర్న్‌షిప్ కు అన్ని అర్హతలు కలిగిన అభ్యర్థులు తమకు సూట్ అయ్యే ఏదైనా అయిదు కంపెనీలలో అప్లై చేసుకోవచ్చు. ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం ప్రభుత్వం దాదాపు రూ.800 కోట్లు ఖర్చు పెట్టబోతోంది. అక్టోబర్ 27 నుంచి నవంబర్ 7 వరకు ప్రభుత్వం అన్ని అప్లికేషన్లు పరిశీలించి తరువాత నవంబర్ 15 లోగా అభ్యర్థులకు వారి సెలెక్షన్ గురించి తెలియజేయబడుతోంది. డిసెంబర్ 2, 2024 నుంచి ఇంటర్న్‌షిప్ మొదలవుతుంది. మార్చి 2025 లోగా మొత్తం 1.25 లక్షల అభ్యర్థులకు ఇంటర్న్‌షిప్ అందుతుంది.



## వైసీపీ ప్రభుత్వం కోట్ల రూపాయల అవినీతికి పాల్పడింది

**కాకాణి గోవర్ధన్ రెడ్డి కనుసన్నల్లోనే అవినీతి, అక్రమాలు**

**మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపణ**

**అమరావతి,అక్టోబర్4:** గత ప్రభుత్వ హయాంలో సర్వేపల్లిలో ఇసుక, గ్రావెల్ అక్రమాలు భారీగా జరిగాయని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. కోట్ల రూపాయల అవినీతికి అప్పటి వైసీపీ ప్రభుత్వం పాల్పడిందని ఆయన మండిపడ్డారు. సూరాయపాలెంలో రూ. 54 కోట్లు, విరువూరులో రూ. 37 కోట్ల రూపాయల మేర పెనాల్టీని గనుల శాఖ విధించిందని, రైతుల పేరుతో అనుమతులు తెచ్చి లక్షల క్యూబెక్ మీటర్ల గ్రావెల్ ను తవ్వేశారన్నారు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. అప్పటి మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కనుసన్నల్లోనే అవినీతి, అక్రమాలు జరిగాయని, ప్రధాన దోపిడీదారుడైన కాకాణి గోవర్ధన్ రెడ్డికి మైనింగ్ అధికారులు ఎందుకు నోటీసులు ఇవ్వలేదని ఆయన వ్యాఖ్యానించారు.మైనింగ్ అధికారులు ఎందుకు ఆయనను విచారణ చేయడం లేదని, ఇది మంచి పద్ధతి కాదు.. కరోనా టైంలో హౌస్ లో కూర్చుని సర్వేపల్లిని దోచుకున్న వ్యక్తి కాకాణి గోవర్ధన్ రెడ్డి అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ప్రస్తుతం వెలుగులోకి వచ్చిన రూ.106 కోట్ల అవినీతి 10శాతం మాత్రమే అని, ఇంకా 90 శాతం బయటపడాలని ఆయన అన్నారు. అంతేకాకుండా.. ఐదేళ్ల పాటూ అక్రమంగా ఇసుక, గ్రావెల్, సిలికా, తెల్లరాయి తవ్వకాలు జరిగాయని, ఈ అక్రమాలపై విచారణ చేయాలన్నారు. ఈ భారీ దోపిడీలో జగన్ ప్యాలస్ .. సజ్జలకు వాటాలు పంపారని, అక్రమంగా ప్రజల సొత్తు దోచేసిన కాకాణిని కటకటాల వెనక్కి పంపిస్తామననారు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. లడ్డూ వ్యవహారంలో సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని, తప్పు చేసిన ఏ ఒక్కరినీ ఆ దేవదేవుడు వదిలిపెట్టడన్నారు.

## భార్యను గొడ్డలితో అతి కిరాతకంగా హత్య చేసిన భర్త

**నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలంలో ఘటన**

**నంద్యాల,అక్టోబర్4:** నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం కనకాద్రిపల్లె గ్రామంలో భర్త రామ్మోహన్ భార్యను గొడ్డలితో అతి కిరాతకంగా హత్య చేసిన ఘటన సంచలనం రేకెత్తించింది. అనంతపురం జిల్లా యాడికి మండలం కోనప్పలపాడు గ్రామానికి చెందిన రామ్మోహన్‌కు పార్వతిని ఇచ్చి వివాహం చేశారు. వివాహం జరిగిన రెండు సంవత్సరాల నుంచి కుటుంబంలో తరచు గొడవలు జరుగుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తరచుగా గొడవలు జరుగుతున్న నేపథ్యంలో పుట్టినిల్లు అయిన కనకాద్రిపల్లెలో పార్వతి నివాసం ఉంటుంది. భర్త రామ్మోహన్ తాగుడుకు బానిసై జులాయిగా తిరుగుతుండేవాడని కుటుంబసభ్యులు తెలిపారు. జులాయిగా తిరుగుతున్న రామ్మోహన్ మూడు నెలలకు ఒకసారి ఆరు నెలలకు ఒకసారి భార్య వద్దకు వచ్చి వెళ్తుండేవాడు. బుధవారం రాత్రి మద్యం సేవించి రామ్మోహన్ భార్య పార్వతిని గొడ్డలితో అతి కిరాతకంగా హత్య చేసి కత్తితో విచక్షణ రహితంగా శరీర భాగాలు కోసి పరారైయ్యాడు. ఉదయం లేచిన తన కుమారుడు పవన్ కుమార్ రక్తపు మడుగులో ఉన్న తల్లిని చూసి పరిగెత్తి పక్కనే ఉన్న అవ్వగారికి విషయం చెప్పాడు. పార్వతి కుటుంబ సభ్యులు వచ్చి చూసేసరికి రక్తపు మడుగులో ఉన్న పార్వతి అప్పటికే మృతి చెందిది. మృతి చెందిన పార్వతిని చూసి కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న కొలిమిగుండ్ల పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కొలిమిగుండ్ల పోలీసులు తెలిపారు.

## హైకోర్టులో సజ్జలకు ఊరట

**అమరావతి,అక్టోబర్4:** టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో మాజీ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి ముందస్తు బెయిల్ పిటీషన్‌పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ నెల 25వ తేదీ వరకు తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఘటన జరిగిన రోజున సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉన్నారని.. ఈ కేసులో నిందితులు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో ఉందని పోలీసుల తరపు న్యాయవాదులు కోర్టుకు తెలియజేశారు.

## టీటీడీ లడ్డూ విషయంలో కల్తీ జరగలేదు

**న్యాయం జరుగుతుందని విశ్వసిస్తున్నాం**

**వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి**

**అమరావతి,అక్టోబర్4:** టీటీడీ లడ్డూ విషయంలో గత ప్రభుత్వంలో అవకతవకలు జరిగాయని మాట్లాడారని.. సీబీఐ విచారణతో న్యాయం జరుగుతుందని విశ్వసిస్తున్నామని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు.శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. లడ్డూ వివాదంపై ఐదుగురు సభ్యులతో స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. లడ్డూ విషయంలో పొలిటికల్ కామెంట్ చేయొద్దని సుప్రీం కోర్టు చెప్పిందన్నారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని తెలిపారు. సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో నిజాలు బయటపెట్టేలా విచారణ జరిపించాలని పిటిషన్ వేయడం జరిగిందన్నారు.

## పవన్ కళ్యాణ్ వేషం, భాష మారిపోయాయి

**అధికారం వచ్చిన తర్వాత పవన్ లో మార్పులు**

**ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**

**అమరావతి,అక్టోబర్4:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్‌ా ఏఐసీసీ అగ్రనేత హుల్ గాంధీపై విమర్శలు చేయడం పెద్ద జోక్ అని విమర్శించారు. అధికారం వచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్ వేషం, భాష మారిపోయాయని ఎద్దేవా చేశారు. డిప్యూటీ సీఎంగా అన్నివర్గాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విజయవాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇవాళ(శుక్రవారం) షర్మిల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ... అన్ని మతాలను పవన్ కళ్యాణ్ సమానంగా చూడాలని కోరారు. ఒక మతానికే ప్రతినిధిగా పవన్ వ్యవహారిస్తున్నారని వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. ఆ వేషం వేసుకుని హిందూ మతం గురించి మాట్లాడుతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ చర్యల వల్ల ఇతర మతాలను ఆచరించే వారిలో అభద్రతా భావం ఏర్పడదా అని వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డైరెక్షన్‌లో పవన్ కళ్యాణ్ యాక్ట్ చేస్తున్నారని విమర్శలు చేశారు. ఆర్.యస్.యస్ భావజాలం బీజేపీ పాటిస్తుందని వైఎస్ షర్మిల ఆరోపించారు. జనసేన సెక్యులర్ పార్టీ అనుకున్నామని.. కానీ పవన్ కూడా ఆర్.యస్.యస్ సిద్ధాంతంతో వెళ్తున్నారా అని వైఎస్ షర్మిల నిలదీశారు. మణిపూర్‌లో క్రైస్తవులపై ఊచకోత కోస్తే పవన్ ఎందుకు మాట్లాడరని వైఎస్ షర్మిల అడిగారు. ఇతర మతాల వారు ఓట్లు వేస్తేనే పవన్ గెలిచారనే విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. ఇప్పుడు ఒకే మతం అంటున్న పవన్‌ను ఇతర మతాల వారు ఆదరిస్తారా అని వైఎస్ షర్మిల నిలదీశారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ యాత్ర చేశారని గుర్తు చేశారు. అటువంటి నేతను... పవన్ కళ్యాణ్ విమర్శిస్తున్నారని మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాయ నుంచి పవన్ కళ్యాణ్ బయటకురావాలని వైఎస్ షర్మిల హితవు పలికారు.

## కొనసాగుతున్న హైడ్రా తరహా కూల్చివేతలు

**హైదరాబాద్,అక్టోబర్4:** హైదరాబాద్‌లోనే కాదు నాగార్జున సాగర్‌లోనూ హైడ్రా తరహా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. పేదోళ్ల ఇండ్లను మున్సిపల్ అధికారులు దౌర్జన్యంతో కూల్చివేస్తున్నారు. సాగర్ పైలాన్‌కు చెందిన ముడావత్ లక్ష్మణ్ అనే వ్యక్తి ఇంటిపైకి 20 మంది సిబ్బందిని తీసుకొచ్చి మున్సిపల్ అధికారులు భయభ్రాంతులకు గురి చేశారు. వాళ్ల ఇంటిని కూల్చివేశారు. ఈ కూల్చివేతలపై బాధితులు మండిపడుతున్నారు. తమ జాగాలో నిర్మాణం చేపడుతున్న పేదల ఇంటిని మున్సిపల్ కమిషనర్ శ్రీను ఉద్దేశపూర్వకంగానే కూల్చివేస్తున్నారని ఆరోపిస్తున్నారు. అత్యుత్సాహం చూపిస్తూ ఎలాంటి సమాచారం లేకుండా తమ సిబ్బందితో వచ్చి ఇంటిని కూల్చివేయం ఆమానుషమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు రేవంత్ రెడ్డి సర్కార్ పేదల కడుపు కొడుతున్నదని మండిపడుతున్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయడం చాతగాక హైడ్రా పేరుతో పేద ప్రజలపై దౌర్జన్యం చేస్తున్నారని విమర్శిస్తున్నారు. మరోవైపు మూసీ బాధితులు కూడా రేవంత్ సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి అసలు ముఖ్యమంత్రిగానే మాట్లాడుతున్నాడా అని మండిపడుతున్నారు. లక్ష మంది మూసీ బాధితులం జేసీబీలు తీసుకొని రేవంత్ రెడ్డి ఇంటికి మీదకు వెళ్తామని హెచ్చరిస్తున్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101